# బాధితులకు చెక్కు అందజేత



భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం) మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మామిళ్ళగూడెంకు చెందిన పలసమోని లావణ్య కు చికిత్స నిమిత్తం మంజూరైన రూ లక్ష 50 వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, పాక మల్లేశం, సామ మోహన్ రెడ్డి, బాలు పాల్గొన్నారు.

# రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్

## -రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
## -ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క
## -వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



శామీర్ పేట, మార్చి 06 (ప్రజా కలం ప్రతినిధి ): బుధవారం మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలంలోని తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమం సెక్రటేరియట్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి నిర్వహించారు. మూడు చింతలపల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి మంత్రివర్యులు పొన్నం ప్రభకర్, మరియు మెడ్చల్ జిల్లా ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్, వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి, అఖిలేష్ రెడ్డి, ఎ బ్లాక్ అద్యక్షులు వెణు గోపాల్ రెడ్డి, సోసైటి చైర్మన్ రామిడి మదుకర్ రెడ్డి, సీనియర్ నాయకులు నేమూరి విష్ణు గౌడ్, బండి జగ్గనాదం, శిల్ప యదగిరి, బాల్ నర్సింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసకాయల వెంకటేశ్, గుర్రం బస్వరెడ్డి, కిసరి నర్సింహులు, రవిందర్ రెడ్డి, జెర్రిపోతుల నరసింహులు, రాజేంద్రా ప్రాసద్, నావిన్ చారి, కొర్రెపల్లి, మల్లేష్ యాదవ్, జఫర్, ప్రభకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కిసరి భానుచందర్ తదితర రైతు సోదరులు మరియు కాంగ్రెస్ పార్టి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ వలసలు ఆగేదెలా



హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ నుంచి వలసల వరద కొనసాగుతోంది. పార్టీ అస్థిత్వానికే గండి పడిందా అంటూ బీఆర్ఎస్ శ్రేణులే చర్చించుకునేలా పరిస్థితి మారిపోయింది. గండి పూడ్చడానికి బదులు వలసల ప్రవాహాన్ని పార్టీ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అలా చూస్తూ ఊరుకో వడాన్ని చూస్తుంటే తండ్రీ కొడుకులిద్దరూ చేతులెత్తేశారా అని పరిశీలకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.2014, 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఆ రెండు సందర్భాలలోనూ కూడా బీఆర్ఎస్ లోకి వలసలు ఇదే స్థాయిలో ఉన్నాయి. ఏకంగా శాసనసభా పక్షాలనే విలీనం చేసుకున్న చరిత్ర ఆ పార్టీది. కానీ 2023 ఎన్నికల తరువాత ఆ పార్టీ పరిస్థితి పూర్తిగా రివర్స్ అయ్యింది. అధినేత, కార్యనిర్వాహక అధ్యక్షుడు చెప్పినా కూడా ఆ పార్టీ నేతలే కాదు, క్యాడర్ కూడా ఖాతరు చేయని పరిస్థితి కనిపిస్తోంది. అసలు కేసీఆర్ నాయకత్వంపై ధిక్కారం పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ కు మార్చిన నాడే మొదలైందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక 2023 ఎన్నికలలో పార్టీ ఓటమి తరువాత పార్టీపై కేసీఆర్, కేటీఆర్ పూర్తిగా పట్టు కోల్పోయారని అంటున్నారు. నిన్న మొన్నటి వరకూ కళకళలాడుతూ ఉన్న తెలంగాణ భవన్ ఇప్పుడు వెలవెలబోతున్నది. నిన్న మొన్నటి వరకూ చేరికలతో కిటకిటలాడిన తెలంగాణ భవన్ ఇప్పుడు వలసన కారణంగా బోసిపోయి కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు మాత్రమే కాదు పార్టీ రెండవ శ్రేణి నాయకత్వం కూడా ఏ పార్టీలో అవకాశం దొరికితే ఆ పార్టీలోకి జంప్ కొట్టేయడానికి రెడీగా ఉన్నారు.ఈ విషయంలో వారేమీ దాప రికం ప్రదర్శించడం లేదు.. బాహాటం గానే పార్టీ పట్ల తమ విముఖతను చాటుతున్నారు. క్యాడర్ పరిస్థితీ అలాగే కనిపిస్తోంది. మొదట్లో వలసలను ఆపడానికి ఏదో ఒక మేరకు ప్రయత్నించిన కేసీఆర్, కేటీఆర్ లు ఇప్పుడు తమ ప్రయత్నాలు, బుజ్జగింపులు ఫలించే పరిస్థితి లేదని అర్ధం చేసుకుని మౌనంగా జరుగుతున్నది చూస్తూ ఉండిపోతున్నారు. ఓటమి తరువాత కూడా నెపం సిట్టింగుల మీదే నెట్టేసి.. వారి పట్ల ప్రజలలో ఉన్న అసంతృప్తే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓటమికి కారణమంటూ చెప్పుకొచ్చిన కేసీఆర్, కేటీఆర్ లకు ఇప్పుడు తత్వం బోధపడి బొమ్మ కనిపిస్తున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. అసంతృప్తి కేవలం సిట్టింగుల మీదే కాదనీ, సాక్షాత్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహార శైలి, అహకర పూరిత వైఖరి పైన కూడానని వారికి అర్థమైనట్లు పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఆ కారణంగానే వచ్చే లోక్ సభ ఎన్నికలలో పోటీకి టికెట్ ఇస్తామన్నా పోటీ చేయలేం బాబోయ్ అని పారిపోయే వారి సంఖ్యే ఎక్కువ కనిపిస్తున్నదని అంటున్నారు. లీడర్లు పోయినా క్యాడర్ ను కాపాడుకోవాలని కేసీఆర్ పార్టీ నేతలకు గంభీరంగా చెబుతున్నప్పటికీ, క్యాడర్ లో పార్టీ పట్ల అసంతృప్తిని గమనించే లీడర్లు పక్క చూపులు చూస్తున్నారని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన పరాభవాన్ని పక్కన పెట్టి కనీసం లోక్ సభ ఎన్నికలలోనైనా పుంజుకునేలా పార్టీనీ, క్యాడర్ ను సమాయత్తం చేద్దామంటే అందుకూ పరిస్థితులు సానుకూలంగా కనిపించడం లేదు. రాష్ట్రంలో ఉన్న 17 లోక్ సభ నియోజకవర్గాలకూ అభ్యర్థులను ఎంపిక చేయడమే కష్టంగా మారిన పరిస్థితి కనిపిస్తోంది. ఈ దశలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని కనుసైగతో కంట్రోల్ చేసిన, ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా వ్యూహారచనలు చేసిన కేసీఆర్ ఇప్పుడు ఇంత డీలా పడిపోయారేమిటి? అని పరిశీలకులే విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో జరిగిన అవకతవకలు, అవినీతి, అక్రమాలపై బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పుకోలేని విధంగా ఆధారాలతో సహా చెరిగిపారేస్తు న్నారు. ఈ తరుణంలో లోక్ సభ ఎన్నికలలో కనీసం కొన్ని స్థానాలలోనైనా విజయం సాధించి ఆబోరు కాపాడు కోవాలని కేసీఆర్ తహతహలాడుతున్నట్లు కనిపిస్తోంది. ఏదో విధంగా లోక్ సభ ఎన్నికలలో పుంజుకోవాలని చూస్తున్న ఆయన బీజేపీతో పొత్తుపై పార్టీ పరంగా లీకులు ఇచ్చారు. అయితే కేసీఆర్ ఈ ఎత్తుగడ కూడా ఘోరంగా విఫలమైంది. బీజేపీతో పొత్తు వార్తలపై ఆ పార్టీ సీనియర్ నేత బండి సంజయ్ ఘాటుగా బదులిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు అని ఎవరైనా అంటే చెప్పు తీసుకు కొట్టండి అంటూ ఆయన బహిరంగంగా ప్రకటించారు. దీనికి బీఆర్ఎస్ నుంచి గట్టిగా బదులిచ్చే నేతే లేకపోయారు. దీంతో బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ మాత్రమే తహతహలాడుతోందని అందరికీ తెలిసిపోయింది. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఉక్కిరి బిక్కిరి అయ్యే విధంగా లోక్ సభ ఎన్నికలలో కనీసం ఒక్క స్థానంలోనైనా విజయం సాధించి చూపండి అంటూ సవాల్ విసిరారు. అయినా కూడా కేసీఆర్ నుంచి కానీ, బీఆర్ఎస్ కీలక నేతలైన కేటీఆర్, హరీష్ రావుల నుంచి స్పందన లేదు. దీంతో పార్టీ క్యాడర్ లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. మరో వైపు ఎన్నికల ముందు రేవంత్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలనూ ఒకదాని వెంట ఒకటి గా అమలు చేస్తూ తనది మాటల సర్కార్ కాదు, చేతల ప్రభుత్వమని చాటుతున్నారు. తద్వారా లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ కు పూర్తి సానుకూల వాతావరణం ఏర్పడేలా చేసుకున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ పరిస్థితి రోజు రోజుకూ అగమ్య గోచరంగా మారిపోతోంది. లోక్ సభ ఎన్నికలలో పోటీకి అభ్యర్థులనే ఎంపిక చేసుకోలేని దయనీయ స్థితికి ఆ పార్టీ దిగజారిపోయింది. అలాగే ఎన్నికల అజెండా కూడా ఇప్పటికీ ఖరారు చేసుకోలేని పరిస్థితిలో ఉంది. మేడిగడ్డ కుంగుబాటు, కాళేశ్వరం వైఫల్యాలు ఆ పార్టీని వదలకుండా వెంటాడుతున్నాయి. మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్ పూర్తిగా డిఫెన్స్ లో పడిపోయింది. ఎంతగా అంటే కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ సందర్శనకు ఆహ్వానించినప్పుడు నిరాకరించిన బీఆర్ఎస్.. ఇప్పుడు అదే మేడిగడ్డ సందర్శనకు ముహూర్తం ఖరారు చేసింది. తన వైఫల్యాన్ని జనంలో మరోసారి భూతద్దంలో చూపే ప్రయత్నంగా బీఆర్ఎస్ మేడిగడ్డ సందర్శన కార్యక్రమాన్ని పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. అన్నది స్పష్టంగా అవగతమౌతోందని అంటున్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## :తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

మున్నూరు కాపు కార్పొరేషన్ సాధనకై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మున్నూరు కాపు సంఘం యూత్ కన్వీనర్ పుప్పాల భాస్కర్ పటేల్, గౌరవాధ్యక్షులు మామిల్ల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ , ఎండీఎఫ్ ఫోరమ్ అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాల నుండి మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కొరకు గత ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ని మున్నూరు కాపుల అభివృద్ధి కోసం బీసీలలో అన్ని కులాలకు పథకాల రూపంలో వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. మా యొక్క మున్నూరు కాపుల కులాభివృద్ధి కోసం మాకు ఏమీ ఇవ్వలేదు, ఫైనాన్స్ కార్పొరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇవ్వలేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు మూడు పార్టీలను మేని పోస్టులో కార్పొరేషన్ పెట్టాలని కోరడం జరిగింది.

బిఆర్ఎస్ పార్టీ, భారతీయ జనతా పార్టీలు కార్పొరేషన్ ఊసు ఎక్కడ కూడా ఎత్తలేదు, కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఈరోజుకి 80 రోజులు పూర్తకాగా, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి, బాలబాలికల హాస్టల్, భవన నిర్మాణం కొరకు ఐదు కోట్ల రూపాయలు కోకాపేట ఆత్మగౌరవ భవన నిర్మాణం కొరకు 20 కోట్ల రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క, సహచర మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ 64 మంది శాసనసభ్యులకు వినతి పత్రాలు అందజేస్తామని కావున పార్లమెంట్ ఎన్నికల ముందు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు శివ, రాష్ట్రా పబ్లిసిటీ సెక్రెటరీ సాయిని శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, పందిరి యాదగిరి, దూలపల్లి సలహాదారు బుర్గుభావి సత్యనారాయణ, జగద్గిరిగుట్ట అధ్యక్షులు ఔచర్ల లక్ష్మీనారాయణ, గాజులరామరం అధ్యక్షులు రావుల రాజు, చింతల్ సంఘం అధ్యక్షులు నరేందర్ చామంతి పూల శ్రీనివాస్, వేషాల సంపత్, ముకుందరావు, కిరణ్, తాటి రవికుమార్, వీరన్న, కుల బాంధవులు ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గొర్రెల స్కామ్‌లో బయటపడుతున్న అక్రమాలు


మహబూబ్ నగర్ : గొర్రెల స్కీమ్ పారదర్శకంగా గొర్రెలని పంపిణీ చెయ్యాలని, ఎక్కడ బ్రోకర్లకు తావులేకుండా గొర్ల కాపర్లకు గొర్రెలు ఇవ్వాలని ఉద్దేశంతో స్కీమ్ మొదలైన విషయం తెలిసిందే.గొర్రెల పంపిణీ కేసులో మరో కుంభకోణం బయటపడింది. లోలోన కంపెనీ బాగోతాలు బట్టబయలయ్యాయి. లోలోన కంపెనీ ప్రభుత్వ స్కీముకే గండి కొట్టేలా బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. స్కీములో యూనిట్ కాస్ట్ పెంచకుండా ఎంట్రీ ఇచ్చింది లోలోన కంపెనీ. రూ.20 వేలు ఆఫర్ అని, లాభం పొందవచ్చని లోలోన ఆఫర్స్ ఇచ్చిందిబోగస్ కంపెనీ లోలోన బ్రోచర్స్ బయటకు వచ్చాయి. ఎలాంటి మార్గదర్శకాలు, గ్రౌండ్ రిపోర్టు లేకుండా ఇష్టానురీతిలో స్కీమ్ యూనిట్ కాస్ట్ పెంచింది. కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు మోహినుద్దీన్, ఇక్రముద్దీన్. లోలోన ఎండీ మోహినుద్దీన్ 7 బోగస్ కంపెనీలను మెయింటైన్ చేస్తున్నారు.

లోలోన బ్రోకర్ కంపెనీ అని తెలిసే రైతులకు గొర్రెలను పంపిణీ చేశారు వెటర్నరీ అధికారులు. లోలోనతో కుమ్మక్కై స్కీమును స్కాముగా మార్చారు వెటర్నరీ శాఖలోని ఉన్నతాధికారి ఒకరు. లోలోన కంపనీ ప్రతినిధులు అడ్రెస్ లేకుండా పరారయ్యారు. గత ప్రభుత్వ పెద్దల హస్తంతోనే లోలోన కంపెనీ గొర్రెలు కొనిస్తామంటూ ఎంట్రీ ఇచ్చారు.

గొర్రెల పంపిణిలోనే నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. గొర్రెల స్కీమ్ పారదర్శకంగా గొర్రెలని పంపిణీ చెయ్యాలని, ఎక్కడ బ్రోకర్లకు తావులేకుండా గొర్ల కాపర్లకు గోర్రెలు ఇవ్వాలని ఉద్దేశంతో స్కీమ్ మొదలైన



విషయం తెలిసిందే. ఏసీబీ లోలోన కార్యకలాపాలపై దృష్టి సారిస్తే అసలు బండారం బయటపడుతుంది.



# దేశానికి బిజెపి పెద్దదిక్కు

## -కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

భారతదేశానికి నరేంద్ర మోడీ బిజెపి పెద్దదిక్కు అని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని స్థానిక ఐడిపిఎల్ చౌరస్తా లోని జై కన్వెన్షన్ లో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన




నారీ శక్తి వందన్ కార్యక్రమానికి అతిథిగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోడీ నారీశక్తి బంధన్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి మహిళ సోదరీమణులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించారు. ఈకార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మహిళా మోర్చా నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వర్చువల్ గా వీక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో మహిళల కొరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, చట్టసభల్లో మహిళ రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మెజారిటీ సీట్లు గెలిచి మళ్ళీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, పున్నారెడ్డి, పరుష వేణు, దుర్యోధనరావు, కంది శ్రీరాములు, రాజేశ్వరరావు, పులి బలరాం తో పాటు జిల్లా నాయకులు, మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ అలివేలు, పలువురు మహిళా నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సూరారం పోలీస్ స్టేషన్ సిఐ గా వెంకటేశం బాధ్యతలు



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

సూరారం పోలీస్ స్టేషన్ సిఐగా వెంకటేశం నూతనంగా బాధితులు చేపట్టారు. ఇక్కడ పని చేసిన వెంకటేశ్వరరావు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులు ముఖ్యపాత్ర పోషిస్తారన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలు, పోలీసులు సంయుక్తంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో తన పాత్ర నిర్వహిస్తానని తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## -ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న లక్ష్మీదేవికాల్వ గ్రామస్తులు

**అడ్డగూడూర్/మార్చి 06(ప్రజా కలం ప్రతినిది )**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన గుజ్జరి మధు ఇటీవల కాలంలో మృతి చెందాడు, మృతుని కుటుంబానికి లక్ష్మీదేవి కాల్వ చత్రపతి యూత్ ఆధ్వర్యంలో యూత్



సభ్యులు 5500 /- రూపాయలు, లక్ష్మీదేవి కాల్వ గ్రామ మహిళలు 6500/- రూపాయలు, అదే గ్రామానికి చెందిన ఎస్ ఎస్ సి 2009- 2010 బ్యాచ్ విద్యార్థులు 5000 /- రూపాయల ఆర్థిక సాయం చేశారు, మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో బండి మంగతాయి, బొమ్మగాని అంజమ్మ, బండి రమణ, కంబాల మల్లమ్మ, కంచనపల్లి గీతారాణి, బండి యాదమ్మ, నలమాద ఎల్లమ్మ, నలమాద నాగమ్మ, కన్నబోయిన నరసయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

## అడ్డగుడూర్ మండల ఎస్.ఐ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన యువకులు




అడ్డగూడూర్ /ప్రజా కలం ప్రతినిధి

అడ్డగుడూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు ని స్థానిక పోలీస్ స్టేషన్లలో వారిని మర్యాద పూర్వకంగా కలిసిన దళిత సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బాలెంల నరేందర్ వారితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టు బాలెంల పరుశరాములు ,సీనియర్ దళిత సంఘ నాయకులు బాలెంల జీవన్ ,మేకల పవన్ మిట్టగడుపుల మహేష్ వంశీలి తదితరులు పాల్గొన్నారు.....

## కబ్జా గురైన స్థలాన్ని గుర్తించిన రెవెన్యూ అధికారులు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్




గాజులరామారం పరిధి అయిన స్థలాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. గాజులరామారం గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 13 లో రెవెన్యూ అధికారులు సిబ్బంది అక్రమాలను తొలగించి సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పేదలు ప్రభుత్వ స్థలాలను కొనకూడదని సూచించారు. భూకబ్జార్ల మాటలు విని మోసపోకూడదని వివరించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే భూ ఆక్రమణ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: కమిషనర్




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ రామకృష్ణారావు అన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ గ్రామంలో భండారి లేఔట్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో భండారి లేఔట్ సంక్షేమ సంఘం, మనబ్ సేవ సర్వీస్ టు మాన్ కైండ్ అనే NGO ఇరువురి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరో రెండురోజుల్లో ఉన్నందున పురస్కరించుకొని మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుటకు SETWIN(Society for Employment Promotion & Training in Twin Cities) Department of Youth Services, Govt of Telangana సెట్విన్ ఎం.డి కొండాబత్తుల వేణుగోపాలరావు, కోఆర్డినేటర్ వనజ మాట్లాడుతూ... మహిళలకు సంస్థ ఇచ్చే ట్రైనింగ్స్, కోర్స్ ల గురించి మహిళా ఉపాధి వారి నైపుణ్యం ఆదాయం ఎలా పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డాక్టర్ రామకృష్ణారావు ఆహ్వానించారు. కమీషనర్ మాట్లాడుతూ... సెట్విన్ వీర్జాదిగూడలో కూడా అయన పనిచేసినప్పుడు చాలా మహిళలు ఉపాధి అవకాశాలు పొందారని చెప్పారు. మహిళలందరూ ఇక్కడ ఒక ట్రైనింగ్ భవనం కోరగా తనవంతు కృషి చేసి అన్ని విధాలుగా సహకరిస్తాన్నారు. ఇలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు భండారి లేఔట్ సంక్షేమ సంఘం ఎప్పుడు చేస్తారని అభినందించారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని వారి సందేహాలు తెల్సుకున్నారు. ఈకార్యక్రమానికి సహకరించిన Manab Seva NGO గతంలో కాలనీ పంచాయతీ వున్నప్పటి నుంచి సేవలందిస్తున్నందుకు జితేంద్ర సాహూకి సత్కరించి అభినందనలు తెలిపారు. 27వ వార్డ్ మహిళా కార్పొరేటర్ ఎల్లంబాయి జ్యోతి నర్సింహారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి కార్యక్రమానికి వచ్చిన కమీషనర్, కార్పొరేటర్, సెట్విన్ సంస్థకి కాలనీ మహిళాలకు ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# క్రమబద్ధీకరణ పేరుతో నిరుపేద ప్రజలను దోచుకోవడమేనా ప్రజా పాలన

## -:ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం అవగాహన లేమి, అనుభవరాహిత్యంతో సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితి తయారైంది. 20వేల కోట్ల రూపాయలే లక్ష్యంగా నిరుపేద ప్రజల రక్తం తాగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పైశాచిక ఆనందాన్ని పొందుతుందన్నారు. కాంగ్రెస్ అంటే కష్టాలు.... కష్టాలు అంటేనే కాంగ్రెస్ అనేలా తయారైంది రాష్ట్రంలో పాలన తీరు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ చౌరస్తాలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఇళ్ల క్రమబద్ధీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ఎండగడుతూ ఎమ్మెల్సీ , ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందన్నారు. అప్పుడు అడ్డగోలుగా మాట్లాడిన ఇప్పటి కాంగ్రెస్ మంత్రులు ,ఇప్పుడు నోరు ఎందుకు తెరవడం లేదని ప్రశ్నించారు. ఎల్ఆర్ ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలే ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలి అప్పుడు ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ మాట్లాడిన రేవంత్, భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి వంటి కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎందుకు మౌనం వహించారో ప్రజలకు చెప్పాలి. ఎల్ఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది పైన కనీసం లక్ష రూపాయల భారం పడనున్నది కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల క్రమభద్దీకరణ చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉచితంగా భూ క్రమబద్ధీకరణ చేయాలని నాడు అరిచి గీపెట్టిన కాంగ్రెస్ నాయకులు, నేడు అధికారంలోకి రాగానే మార్చి 31 తేదీ లోపు రుసుమును చెల్లించి భూ క్రమబద్ధీకరణ చేసుకోవాలని ఫోన్ ద్వారా దరఖాస్తుదారులకు సమాచారం అందించడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. 100 రోజులు పూర్తికావడానికి ఇంకా 7 రోజులు మాత్రమే మిగిలి ఉందని, ఈవందరోజుల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని, కష్టాలు అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటేనే కష్టాలు అనే విధంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. 100 రోజులు పూర్తయిన తెల్లారి నుంచే ప్రజల పక్షాన పోరాడుతూ ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ సత్తాచాటుతామన్నారు. అనంతరం భూ క్రమబద్ధీకరణకు రుసుము లేకుండా ఉచితంగా చేపట్టాలని కోరుతూ కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు,కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ భవాని శంకర స్వామి బ్రహ్మోత్సవాలు



వలిగొండ మార్చి 7 ప్రజాకలం:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో నేటి నుండి 10 వ తేదీ వరకు శ్రీ భవాని శంకర స్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా 7 వ తేదీన ఉదయం 9 గంటల 15 నిమిషాలకు గణపతి పూజ, అకండదీపారాధన,రక్షబందం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అంకురారోపనం,తీర్థ ప్రసాద వినియోగం,8 వ తేదీన ఉదయం 9 గంటల 15 నిమిషాలకు గణపతి పూజ, మండాపారాదాన,అర్చనలు,పూర్ణాహుతి,తీర్థ ప్రసాద వినియోగం,రాత్రి 10 గంటల 15 నిమిషాల కి శ్రీ భవాని శంకర స్వామి వారి కల్యాణోత్సవం.

9 తేదీన గణపతి పూజ,మహన్యాస పూర్వక రుద్రాభిషేకం,మహా పూర్ణాహుతి, ఆశీర్వచనము,10 తేదీన ఉదయం 4 గంటల 30 నిమిషాలకు అగ్నిగుండాల (ప్రభ ) స్వామి వారి రథోత్సవంతో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రిని కలిసిన పోచంపల్లి చేనేత నాయకులు

భూదాన్ పోచంపల్లి: ప్రజా కలం

బుధవారం హైదరాబాదులోని ఎన్సిఐ సెంటర్లో జరిగిన చేనేత కళాకారులు, హస్త కళాకారులుతో కేంద్రాలు జౌళి శాఖ మంత్రి పీయూష్ గోయల్ వర్చువల్ గా, కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి వందన జరదోషిని ప్రత్యక్షంగా జరిపిన సమావేశంలో పోచంపల్లి నుండి చేనేత నాయకులు చేనేత వ్యాపారవేత్త తడక రమేష్ ఈ సమావేశానికి హాజరైనారు. సహాయ శాఖ మంత్రి ప్రత్యక్షంగా ఆయన కలిసి ప్రధానమంత్రి మోడీ ఈ మధ్యనే తెలంగాణ కోసం మంజూరు చేసిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సెంటర్ ని భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముకుల గ్రామంలో గల హ్యాండ్లూమ్ పార్కులో ఏర్పాటు చేయాలని ఆమెను కోరడం జరిగింది. కాగా సమర్థ పథకం ద్వారా చేనేతరంగా కార్మికులకు నైపుణ్యం పై ఇస్తున్న శిక్షణను




మరింత పెంచి వారిని అన్ని రంగాలలో శాస్త్రీయ సాంకేతిక సహాయాలు అందించాలని వీవర్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ తెలంగాణ హెడ్ అరుణ్ కుమార్ తో కలిసి ఆమెను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమెకు చేనేత శాలువా తో ఘనంగా సన్మానించారు.

# శివరాత్రి జాతర ఉత్సవాలకుఏర్పాట్లు.

సంస్థాన్ నారాయణపురం. మార్చ్ 6. ప్రజా కలం.

శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం రాచకొండ మహా శివరాత్రి జాతర ఉత్సవాలు సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాట్లను ఈ రోజు



కార్యనిర్వహణాధికారి చిట్టేడి వెంకట్ రెడ్డి పర్యవేక్షించారులి. మహా శివరాత్రి జాతర 08/09/2024 శుక్రవారం నుండి తేదీ10/03/2024 ఆదివారం వరకు గణంగా నిర్వహించబడును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదం తీసుకొని స్వామి కృపకు పాత్రులు కాగలరు. మరియు జాతర బందోబస్త్ భాగంగా నారాయణపురం ఎస్సై, చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ, మరియు పోలీస్ సిబ్బంది స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రయోగాత్మక పంటల సాగుకు రైతు నేస్తం

వలిగొండ మార్చి 7 ప్రజాకలం: వ్యవసాయ రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం ద్వారా రైతులకు నూతన సాంకేతికత పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించి పంటల ఉత్పత్తి పెంచాలని వ్యవసాయ శాఖ లక్ష్యమని



జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండాగే అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయోగాత్మక పంటల సాగు రైతు నేస్తం రైతుల పాలిట వరంమని, గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకోవడంతో పాటు కొత్త వ్యూహాలు రూపొందించడం,ప్రస్తుత వ్యవస్థను నవీకరణ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి మంగళవారం,శుక్రవారం వ్యవసాయ విస్తరణధికారులు రైతులతో రైతు నేస్తం కార్యక్రమం అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూత రమేష్ రాజు,ఏడిఓ అనురాధ, ఏడిఏ దేవ్ సింగ్,ఎంపీడీవో జితేందర్ రెడ్డి,తాహాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఇంఛార్జి మండల వ్యవసాయ అధికారి ఆజాజ్ అలీఖాన్,ఏఈఓ శృతి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు ఉద్యోగాన్వేషణ కాకుండా స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

బుధవారం జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలో నల్ల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య మిల్క్ పార్లర్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి ప్రారంభించారు.



ఈసందర్భంగా ముఖ్య అతిధులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ... యువకులు ఉద్యోగ అన్వేషణకై కాకుండా స్వయం ఉపాధి వైపుగా అడుగులు వేసి అభివృద్ధి చెందాలన్నారు. ఈకార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శనిగల ధనరాజ్ యాదవ్, నల్ల లింగం గౌడ్, లక్ష్మణ్ గౌడ్, వేణుగోపాల్, నల్ల ప్రసాద్ గౌడ్, పురుషోత్తం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

## ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు

## ట్రాక్టర్ ను సీజ్ చేసిన అడ్డగూడ ఎస్.ఐ. నాగరాజు

**అడ్డగూడూర్ /మార్చి 06(ప్రజా కలం ప్రతినిధి)**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చిర్ర గూడూర్ గ్రామానికి చెందిన చేగోని సందీప్ తండ్రి చంద్రమౌళి అనే వ్యక్తి అడ్డగూడూరు మండల పరిధిలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన యొక్క సోనాలిక ట్రాక్టర్ తో బిక్కేర్ వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండన్న నిజమైన సమాచారం మేరకు అడ్డగూడూరు ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి అతన్ని మరియు ట్రాక్టరు ను పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగిందని అడ్డగూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు .




# ముస్తాబైన శ్రీ శ్రీ శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆలయం

## - నేటి నుంచి 9 వరకు మహాశివరాత్రి జాతర

## - ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ చైర్మన్ ఆది వేణుగోపాల్

దుబ్బాక / దౌల్తాబాద్
ప్రజాకలం ప్రతినిధి మార్చి 06.

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని శంభు లింగేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయంలోని విగ్రహాలను రంగురంగులతో అలంకరించారు. ఎత్తైన గుట్టపై స్వయంభుగా వెలసిన శంభులింగేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే దైవంగా ప్రసిద్ధిగాంచాడు. ప్రతి సంవత్సరం శివరాత్రికి మూడు రోజులపాటు జాతర నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ప్రతి ఏటా చేగుంట, గజ్వేల్, సిద్దిపేట, రాయపోల్, తోగుట, మిరుదొడ్డి, రామాయంపేట, హైదరాబాద్ తదితర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. భక్తుల సౌకర్యం ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెఱుకు శ్రీనివాస్ రెడ్డి, యుగ తులసి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శివకుమార్ ఉత్సవాల్లో పాల్గొననున్నారు. వీరితోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ప్రముఖ కళాకారులు అంజన్న ఆకునూరు దేవన్న, అమూల్యస్తుడు వేణు గజ్వేల్ నక్క శ్రీకాంత్, కమ్మరి తిరుపతి, ఆర్కెస్ట్రా నాగలక్ష్మి, సింగర్ ముకుంద హాజరుకానున్నారు. 7న ఉదయం 10 గంటలకు భక్త బృందంతో భజన, కీర్తనలు, 8న అఖండ దీపారాధన గణపతి పూజ, గ్రామదేవతలకు పూజలు, ఆరాధన, ఉమామహేశ్వరి స్వామి కళ్యాణం, ఒడిబియ్యం సేకరించుట, మంగళ వాయిద్యాలతో స్వామివారి



ఎదుర్కోలు, ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి శంభు దేవుని గుట్ట వరకు హోమగుంట ప్రతిష్ట, 9న మూడో రోజు అగ్నిగుండాలు బలిహారం, భక్తులు అగ్నిగుండం తొక్కుట, బండ్ల ఊరేగింపు, జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ తెలిపారు.



## మాజీ సర్పంచ్ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి మార్చ్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని రేపల్లెవాడ తాజా మాజీ సర్పంచ్ దుద్దుల సాయిరాం తండ్రి పర్వయ్య అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ స్థానిక సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, కళ్యాణి తాజా మాజీ సర్పంచ్ రఘువీర్ గౌడ్, మాచాపూర్ ఎంపిటిసి సంతోష్ కుమార్ తో కలిసి ఆయన ఇంటికి వెళ్లి మాజీ సర్పంచ్ సాయిరాం ను, అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జరిగిన ఆయన తండ్రి అంతక్రియల్లో వారు పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, పలు పార్టీల నాయకులు మాజీ సర్పంచ్ సాయిరాంను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఎల్లారెడ్డి పట్టణంలోని ఏడో వార్డుకు చెందిన బాలరాజ్ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఆయన ఇంటికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సీనియర్ న్యాయవాది మృతి పట్ల సంతాపం ప్రకటించిన ఎల్లారెడ్డి న్యాయవాదులు

ఎల్లారెడ్డి మార్చ్ 06 ప్రజా కలం ప్రతినిధి : కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది కృష్ణారెడ్డి గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని బుధవారం ఎల్లారెడ్డి కోర్టులోని న్యాయవాదులు ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన ప్రజలకు అందజేసిన న్యాయ సేవలను వారు స్మరించుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు జడ్జి హారిక, న్యాయవాదులు నవీద్ పర్వేజ్, సాయి ప్రకాష్ దేశ్పాండే, నామ శ్రీకాంత్, నామ శ్రీనివాస్, సతీష్, పండరి, గోపాల్ రావు, నాగం సాయిబాబా, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు... 'సైబర్ నేరాలపై' అవగాహన కల్పించిన పోలీసులు







ఎల్లారెడ్డి మార్చ్ 06 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బుధవారం 'సైబర్ జాగరూకత దివాస్' లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా నేరాలు, సైబర్ నేరాలు, ఓటీపీ, కొరియర్ సంబంధిత నేరాలపై డిగ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పెట్టుబడులకు సంబంధించి ఇతరత్రా ఆకర్షిత ఆఫర్లను ప్రకటించి మోసం చేసే నేరాలపై విద్యార్థులను అప్రమత్తం చేశారు. ప్రస్తుత సమాజంలో స్మార్ట్ఫోన్లు అందరూ వాడుతున్నారని అందులో వచ్చే నీలిరంగు అపరిచిత లింకులను ఎవరు తెరవకూడదన్నారు. అలాగే అపరిచిత వ్యక్తులు కాల్ చేసి ఓటీపీలు, బ్యాంకు ఖాతాల వివరాలు చెప్పమని అడుగుతారని అలాంటి వారికి ప్రజలు ఎవరు కూడా తమ వ్యక్తిగత వివరాలు వెల్లడించకూడదన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు విపులంగా వివరించి అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే తక్షణమే 1930 అనే హెల్ప్ లైన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను సైతం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్, ఏఎస్ఐ విజయలక్ష్మి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తక్షణమే ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలి

### - బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

ఎల్లారెడ్డి మార్చ్ 06 ప్రజాకలం ప్రతినిధి : తాము అధికారంలోకి వస్తే ఎల్ ఆర్ ఎస్ రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో చెప్పి ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక మాట తప్పారని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ విమర్శించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బీఆర్ఎస్ నేతలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడడం కేవలం కాంగ్రెస్ పార్టీ నేతలకే చెల్లిందని ఆయన దుయ్యబట్టారు. ఎల్ఆర్ఎస్ ఫీజును ఈ నెల 31లోగా తప్పనిసరిగా చెల్లించాలని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ గురించి మాట్లాడిన ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలు తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి తక్షణమే ఎల్ ఆర్



ఎస్ ఫీజును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల బీఆర్ఎస్ పార్టీ తరఫున భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నీలకంఠం, అల్లం శ్రీను, బీఆర్ఎస్ నాయకులు తిరుపతి, ఇమ్రాన్, తాజా మాజీ సర్పంచ్ రఘువీర్ గౌడ్, ఎంపిటిసి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ఇంట్లోంచి పారిపోయిన యువతిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

### - కేసు చేధనలో చాకచక్యంగా వ్యవహరించిన పీసీ మహేష్ కు నగదు రివార్డు అందించిన సీఐ

ఎల్లారెడ్డి మార్చ్ 06 ప్రజాకలం ప్రతినిధి : గత ఐదు రోజుల క్రితం ఇంట్లోంచి పారిపోయిన ఓ యువతి ఆచూకీ కనుగొని ఆమెను తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కర్రేబాగని సుప్రియ అనే యువతి గత నెల 29వ తేదీన ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది. దీంతో ఆమె తల్లి ఈ నెల ఒకటో తేదీన ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో తమ కూతురు అదృశ్యమైనట్లుగా ఫిర్యాదు చేసింది. అనంతరం పోలీసులు విచారణ నిర్వహించి సదరు యువతి హైదరాబాద్ కూకట్పల్లిలోని ప్రసాద్ డీలక్స్ ఉమెన్స్ హాస్టల్ లో ఉన్నట్లు కనుగొన్నారు. అనంతరం ఆమెను తీసుకొని వచ్చి ఆమె తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ కేసులో సాంకేతిక సహాయంతో యువతి ఆచూకీ కనుగొనడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ మహేష్ ను సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ అభినందించి నగదు బహుమతి అందజేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## పల్లవి ఫుడ్ కోర్టు మీల్స్ అండ్ బిర్యాని పాయింట్ ప్రారంభం

గజ్వేల్:06 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో ఐఓసీ భవనం పక్కన ఖాళీ ప్రదేశంలో పల్లవి ఫుడ్ కోర్ట్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన వీల్స్ అండ్ బిర్యానీ పాయింట్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లవి ఫుడ్ కోర్ట్ అధినేత నాగరాణి సతీష్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గజ్వేల్ లో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ ప్రజల మన్నన పొందుతూ వినియోగదారుల కోరిక మేరకు మీల్స్




అండ్ బిర్యాని పాయింట్ ప్రారంభించడం జరిగిందని నాణ్యమైన వస్తువులతో రుచికరమైన ఆహారం అందించడమే మా లక్ష్యం అని లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు రుచికరమైన ఆహారం అందించడమే మా బాధ్యత అని ఉదయం సాయంత్రం టిఫిన్ కొనసాగిస్తూ మధ్యాహ్నం మీల్స్ అందజేయడం జరుగుతుందని అతి తక్కువ ధరలో రుచికరమైన వెజ్ మరియు నాన్ వెజ్ భోజనం లభ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, జీవన్, కళ్యాణ్, రాజు తదితరులు పాల్గొన్నారు

---

## గాడి పల్లి భాస్కర్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి


గజ్వేల్:06 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకున్నారు. బుధవారం భాస్కర్ స్వగృహంలో వారిని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి పరామర్శించి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. వారితో పాటు మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, సీనియర్ పాత్రికేయుడు నాయిని యాదగిరి, ఎల్లారెడ్డి, నాయకులు రవి, చారి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు




# అతిథి హాస్పిటల్ లో బాలుడికి అరుదైన శాస్త్ర చికిత్స



గజ్వేల్: 06 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

అరుదైన శస్త్ర చికిత్స చేసి బాలుడిని రక్షించిన ఘటన సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ అతిథి హాస్పిటల్ లో బుదవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చేగుంట మండలం నార్సింగి గ్రామానికి చెందిన స్వామి రాధా దంపతుల కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి(5)వారం రోజులుగా కడుపు నొప్పి,వాంతులతో బాధపడుతూ పలు హాస్పిటల్స్ తిగినా కడుపునొప్పి తగ్గలేదు.బంధువుల సూచనతో సిద్ధిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని అతిథి హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది. హాస్పిటల్ లో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం బాబు కడుపులో పేగులో గడ్డ ఉందని నిర్ధారించుకొని దీనికి శస్త్ర అవసరమని వైద్యులు సూచించారు వైద్యుల సూచన మేరకు తల్లిదండ్రులు శస్త్ర చికిత్సకు ఒప్పుకున్నారు శస్త్ర చికిత్స విజయవంతం అవడంతో వైద్యులకు, హాస్పటల్ యాజమాన్యానికి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి అనే బాబు కడుపునొప్పి, వాంతులతో తమ ఆసుపత్రిలో చేరడని, ఆతనికి సిటీ స్కాన్ చేయగా బాబు కడుపు పేగులో గడ్డ ఉందని నిర్ధారణ చేసి శస్త్ర చికిత్స విజయవంతంగా చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, డాక్టర్ అబ్దుల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పేదరికం జయించి ఉద్యోగం సాధించి - గురుకుల ఉపాధ్యాయులుగా మండల యువకులు

**దుబ్బాక / దౌల్తాబాద్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 06.**

కాలాన్ని ఆయుధంగా మార్చుకొని లక్ష్య సాధనలో విజయ తీరాలకు చేరారు. వారి పట్టుదల ముందు పేదరికం తలవంచక తప్పలేదు. వారి దృఢ సంకల్పం, అలుపెరుగని శ్రమ విజయం ముంగిట నిలిచేలా చేసాయి. మారుమూల ప్రాంతం నుంచి గురుకుల ఉపాధ్యాయ నియామకాల్లో ఉద్యోగం సంపాదించి తమ సత్త చాటారు. దౌల్తాబాద్ మండలం మల్లేశంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శౌరిపూర్ గ్రామానికి చెందిన చెన్న రాజు తెలుగు (టీజీటీ) ఉపాధ్యాయునిగా ఎంపిక అయ్యాడు. చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ప్రాథమిక విద్య శౌరిపూర్ లో పూర్తి చేయగా, తరువాత సిద్ధిపేట ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ సిద్దిపేటలోనే పూర్తి చేసాడు.

అనంతరం బి.ఎడ్ నాగార్జున సాగర్ ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో, ఏం.ఎ తెలుగు కాకతీయ యూనివర్సిటీలో పూర్తి చేసాడు. గతంలో సాహిత్య రంగంలో సురువు అనే కవిత సంకలనం ప్రచురించాడు. కుటుంబ పోషణ కోసం ప్రముఖ దిన పత్రికలో జర్నలిస్ట్ గా పని చేసాడు. వివాహం అయ్యి ఇద్దరు పిల్లలు ఉన్న లక్ష్య సాధన కోసం రెండు సంవత్సరాల నుండి కుటుంబానికి దూరంగా ఉండి ప్రభుత్వ ఉద్యోగం కోసం సన్నద్ధం అయ్యాడు. ఇటీవల వెలువడిన గురుకుల ఉపాధ్యాయ ఫలితాలలో తెలుగు ఉపాధ్యాయినిగా ఎంపిక అయ్యాడు. ఎన్నో ఇబ్బందులు అదిగమించి అనుకున్న లక్ష్యన్ని సాధించిన చెన్న రాజుకు మండల ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు అభినందనలు తెలిపి అభినందించారు.

జేయల్ గా తిర్మలాపూర్ యువకుడు :

దౌల్తాబాద్ మండల పరిధిలో తిర్మలాపూర్ గ్రామానికి చెందిన నిరుడి నరేష్ గురుకుల ఉద్యోగా నియామకాల్లో జూనియర్ లెక్చరర్ ఎంపిక అయ్యాడు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ 10వ తరగతి వరకు తిర్మలాపూర్ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో, ఇంటర్ గజ్వేల్ ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేసాడు. డిగ్రీ సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో, పీజీ సైపబాద్ సైన్స్ కళాశాలలో పూర్తి చేసాడు. ఇటీవల వెలువడిన గురుకుల నియామక ఫలితల్లో జూనియర్ లెక్చరర్ గా ఎంపిక అయ్యాడు. మెదక్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో అవుట్ సోర్సింగ్ బోధన ఉపాధ్యాయునిగా పని చేస్తూనే నరేష్ ఉద్యోగం సాధించడం విశేషం. కాగా నరేష్ ను గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పలువురు అభినందనలు తెలియజేశారు.



గురుకుల ఉపాధ్యాయులుగా
చెన్న రాజు



జూనియర్ లెక్చరర్ గా
నీరుడి నరేష్

# జీపీ పాల్గుణని బీచ్ ఫుట్బాల్ చైర్మన్ గా నియామకం



గజ్వేల్:06 మార్చి 2024
( ప్రజా కలం ప్రతినిధి )

ఆల్ ఇండియా ఫ్యూట్బాల్ ఫెడరేషన్ ఎక్సిక్యూటివ్ మెంబెర్, తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ, ఫార్మర్ ఇంటర్నేషనల్ ఫ్యూట్బాల్ ప్లేయర్ అయిన జీపి పాల్గుణకి ఆల్ ఇండియా బీచ్ ఫ్యూట్బాల్ కమిటీకి చైర్మన్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని టి ఆఫ్ ఏ ఆఫీసులో జరిగిన అభినందన కార్యక్రమంలో మన గజ్వేల్ ఫ్యూట్బాల్ క్లబ్ నుండి క్లబ్ జనరల్ సెక్రెటరీ రాంగారి గణేష్, క్లబ్ సభ్యులు విట్టల్, శేఖర్ పాల్గొని షాలువతో ఘనంగా సత్కరించి అభినందాచడం జరిగినది.

# పేదల మొఖంలో వెలుగులు నింపుతున్న ఉచిత విద్యుత్ పథకం



మోర్తాడ్:(ప్రజా కలం ప్రతినిధి) మార్చి 06

జిల్లా నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి పథకం అమలులో వచ్చింది ఉచిత విద్యుత్ లో భాగంగా పేద ప్రజలకు ఉచిత విద్యుత్తు రావడంతో ప్రజలు ఆనందంలో మునిగి తేలుతున్నారు గత ప్రభుత్వంలో వేలకు వేలు బిల్లులు రావడం జరిగింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్ రావడంతో ఆనందిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడంతా సంక్షేమ పథకాలదే హవా. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు బోలెడన్ని వరాలిస్తూ ముందుకెళ్తోంది. ప్రస్తుతం సీఎం ఫోకస్ అంతా కూడా ఆరు గ్యారంటీలపైనే ఉంది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే నాలుగు రకాల స్కీమ్స్ అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం సంయుక్త కార్యకర్త మరోడి సురేష్ . బీసీ సెల్ మండల అధ్యక్షులు గ్రామ యూత్ ప్రెసిడెంట్ అనిల్ , శంకర్, కొత్తపల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల బరువు కాదు.. ఆడపిల్ల బహుమానం

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 06.

దుబ్బాక నియోజవర్గంలో జన్మించిన మొదటి ఆడబిడ్డకు టీం-కార్తిక ఫౌండేషన్ ద్వారా 5000/- రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్. కార్తిక తోబుట్టు కార్యక్రమంలో భాగంగా టీం కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో కత్తి కార్తిక గౌడ్ దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన గట్టు అఖిల పర్శరాముల దంపతులకు తొలి ఆడబిడ్డ జన్మించిన సందర్భంగా పాప పేరు మీద 5000/- రూపాయల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చింటూ, మైసయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నేరటి నరసింహులు, (రైతు బంధు చైర్ పర్సన్), ఆశ స్వామి (అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు), మాదారి స్వామి,

మంగలి రచ్చయ్య, రాగుల సిద్ధిరాములు గౌడ్ (గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు), అబ్బుల రాజలింగం గౌడ్ మాజీ జడ్పీటీసీ కొత్త దేవి రెడ్డి, ఐరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్కొండలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ:(ప్రజా కలం ప్రతినిధి)మార్చి

బాల్కొండ మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించడం జరిగింది.మండల కేంద్రానికి



చెందిన బీసీ విభాగం మండల ఉపాధ్యక్షుడు ఉష్కర్ మధుసూదన్,మహేందర్,రాంచందర్ తల్లి ఇటీవల కాలం చేయడంతో బుధవారం రోజు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బాల్కొండ సొసైటీ డైరెక్టర్,మాజీ ఎంపీటీసీ డాక్టర్ ప్రసాద్ గౌడ్ అనారోగ్యంకాగా వున్న ఆయనను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్,గ్రామశాఖ అధ్యక్షుడు సాగర్ యాదవ్,ఎంపీటీసీ సభ్యులు కన్న పోశెట్టి,మాజీ ఉపసర్పంచి షేక్ వాహబ్,మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్,మాజీ వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మాజారోద్దీన్ నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 06.

స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో మిగతా విద్యార్థులకు విద్యాబోధన చేశారని తిమ్మకపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమాన్ దాస్ అన్నారు. హౌ రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనుమాన్ దాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి విద్యార్థులకు స్వయంగా ఉపాధ్యాయుల విధుల పట్ల పాఠశాల విధులు సమాజం తీరు పై అవగాహన కలిగే విధంగా నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగానే విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి మిగతా తరగతి విద్యార్థులకు ఒకరోజు విద్యాబోధన చేయడం జరిగిందన్నారు. స్వయం పాలన దినోత్సవంలో డీఈవోగా రాహుల్, ప్రధానోపాధ్యాయులుగా వైష్ణవి, మండల విద్యాధికారిగా శిరీష, మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా పాఠ్యాంశాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేణు మానస, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తుర్కపల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు

శామీర్ పేట, మార్చి 06 (ప్రజా కలం ప్రతినిధి ): బుధవారం శామీర్ పేట మండలం లోని తూర్కపల్లి గ్రామంలో కీర్తిశేషులు దాసరి ముత్యాలు జ్ఞాపకార్థం మీద తనయుడు దాసరి రవి పలువురుతో కలిసి చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ సంవత్సరం భారీగా ఎండలు ఉండడంవల్ల దూరం ప్రాంతానికి వెళ్లే ప్రజలకు ఎలాంటి వడ దెబ్బ తగలకుండా, దాహం తీర్చడానికి ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రవి, బి. నరసింహా రెడ్డి (%దీచీ=%), అనిల్, విజయ్ ముదిరాజ్, వీరేష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ నిర్ణయంకి వ్యతిరేకంగా ధర్నా

## -భారీగా వచ్చిన బిఆర్ఎస్ కార్యకర్తలు దద్దరిల్లిన బాల్కొండ



వేల్పూర్:(ప్రజా కలం ప్రతినిధి) మార్చి 06

రాష్ట్రంలోని 25 లక్షల మంది ఎల్ఆర్ఎస్ లబ్దిదారులపై సుమారు 20 వేల కోట్ల భారం వెూపేలా కాంగ్రెస్ ప్రభుత్వము తీసుకున్న ఎల్ఆర్ఎస్ నిర్ణయానికి వ్యతిరేఖంగా బాల్కొండ నియోజకవర్గము లో చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు,ప్రజలు ధర్నా అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి ప్రజలపై భారం మోపకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలంటూ బాల్కొండ తహశీల్దార్ గారికి మెమోరాండం సమర్పించారు..




# మత్స్యగిరి కొండపైకి బస్సు ప్రారంభం

వలిగొండ మార్చి 7 ప్రజాకలం:మండల పరిధిలోని వెంకటాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వచ్చే భక్తుల రవాణా సౌకర్యార్థం కొరకు యాదగిరిగుట్ట డిపో బస్సు ప్రతిరోజు హైదరాబాదు నుంచి మత్స్యగిరి కొండపైకి నడుపుతున్నట్లు ఆలయ ఈవో మోహన్ బాబు,ఆర్టీసీ అధికారులు,తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మత్స్యగిరి కొండపైన ఆర్టీసీ బస్సుకు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో మోహన్ బాబు మాట్లాడుతూ ప్రతిరోజు 2 (ట్రిప్పులు) ఉదయం హైదరాబాదు నుండి బయలుదేరి భువనగిరి, వలిగొండ,మచ్చగిరి కొండపైకి వస్తున్నట్లు తెలిపారు.తిరిగి వలిగొండ,భువనగిరి మీదుగా యాదగిరిగుట్టకు చేరుకుంటుందని తెలిపారు.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# శివరాత్రి సందర్భంగా అన్ని దేవాలయల్లో ఏర్పాట్లు చేయాలి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, మార్చి 06, (ప్రజా కలం)**

శివరాత్రి సందర్భంగా భువనగిరిలో దేవస్థానలలో వివిద ఆలయాల్లో అన్నీ సధుపాయాలు ఎర్పాటు చేయాలని లైటింగ్, టెంట్లు, త్రాగునీరు సధుపాయాన్ని కల్పించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమీషనర్ గారికి,అధికారులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దేవరకోండ నరసింహ చారి, కాలేరు లక్ష్మణ్, కొల్లూరి రాజు, రత్నపురం శ్రీశైలం, నాయిని క్రిష్ణ,పర్వతు మల్లేష్, ఎంజియాల రాంప్రసాద్,బెండె శ్రీకాంత్ పాల్గొన్నారు.



# మహాశివరాత్రి సందర్భంగా సర్వాంగ సుందరముగా ముస్తాబైన శ్రీ అన్నపూర్ణ శ్రీ కాశీ విశ్వనాధ దేవాలయం

మల్కాజిగిరి,మార్చి06,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి పట్టణ ప్రాంతంలో నేరేడ్మెట్ మెయిన్ రోడ్ లో ఉన్న చరిత్రాతమైన శ్రీ అన్నపూర్ణ శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవ పర్వదిన ఉత్సవాలను మూడు రోజులపాటు గురు నుండి శని వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా సమస్త ప్రజలకు తెలియజేస్తున్నాం ఇప్పటికే దేవాలయ ఆవరణంలో రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించడం జరిగింది

అని ఈ యొక్క దేవాలయానికి పరిసర ప్రాంతాల ప్రజలు దాదాపు లక్ష మంది భక్తులు హాజరై శ్రీ కాశీ విశ్వనాథుని దర్శనం చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఇక్కడికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే ఆలయ కమిటీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో పగడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా తేదీ గురువారం ఉదయం 4:30 నిమిషాలకు గణపతి పూజ అఖండ దీపారాధన పుణ్య హవా వాచనం ప్రారంభమై గణపతి హోమం,నవగ్రహ హోమం రుద్ర హోమం సహస్ర పట్టాభిషేకం జరుగుతున్నదని అదేవిధంగా శుక్రవారం రోజున మహాశివరాత్రి ఉదయం 4 గంటల నుండి సుప్రభాత సేవ ప్రాతః కాల మరియు ప్రత్యేక శివ పంచాయతన పూజా మరియు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం సామూహిక అర్చనలు జరగనున్నట్లు చెప్పారు.

అదేవిధంగా రాత్రి 11 గంటలకు లింగోద్భవ కాలం ఏకాదశ రుద్రాభిషేకం 11 రకాల పండ్ల రసాలతో జరుపబడును అని అదేవిధంగా రాత్రి 12 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిగిందని చెప్పారు. అదేవిధంగా శనివారం ఉదయం 9 గంటలకు స్వామివారికి అన్న అభిషేకం అనంతరం అన్నదాన కార్యక్రమం సాయంత్రం శివపార్వతుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంతో ఇయొక్క మహాశివరాత్రి మహోత్సవ ఘట్టం ముగుస్తుంది అని తెలిపారు.



## ఆల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ ధర్నా

మల్కాజిగిరి,మార్చి06 (ప్రజాకలం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చేయడానికి నిరసిస్తూ బుధవారం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ వివిధ డివిజన్ ల నాయకులు, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై మాట తప్పి ప్రజలను మోసం చేస్తుందన్నారు. 25 లక్షల కోట్ల కుటుంబాలపై ఆర్థిక భారం వేస్తున్నారు అని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా ఇవ్వకపోతే భారీ ఎత్తున రానున్న రోజులలో నిరసన చేపడతామని హెచ్చరించారు.

## గౌతమ్ నగర్ డివిజన్ కాలనీలలో నీటి సమస్య లేకుండా చూడండి

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


మల్కాజిగిరి,మార్చి06,(ప్రజా కలం ప్రతినిధి) మల్లికార్జున గిరి గౌతమ్ నగర్ లో గల ఎత్తైన ప్రదేశాలు ఐఎన్ నగర్,జేఎల్ఎం ఎస్ నగర్, వెంకటేశ్వర నగర్, అన్నపూర్ణ సొసైటీ,మల్లికార్జున నగర్ తదితర ప్రాంతాలలో ఎండాకాలం నీటి



సమస్య లేకుండా చూడాలని కోరుతూ బుధవారం ఈస్ట్ మారేడ్ పల్లి జలమండలి జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ కు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగు డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులతో కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేసవికాలం నీటి ఎద్దడి నివారించడానికి తగు చర్యలు తీసుకోవాలి కోరడం జరిగిందన్నారు.

## ధరణి దరఖాస్తులను నిర్ణీత గడువు లోపు సమస్యలను పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్గిరి, మార్చి 06 (ప్రజా కలం ప్రతినిధి ): స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ధరణి దరఖాస్తులను నిర్ణీత గడువు లోపు సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం



ఘట్కేసర్ మండల తహసీల్దారు కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ లో ధరణి దరఖాస్తుల సమస్యల పరిష్కార విధానాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఘట్కేసర్ లో ఏర్పాటు చేసిన సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి దరఖాస్తుల ప్రక్రియను పర్యవేక్షించి, అదనపు కలెక్టర్ అధికారులకు, ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. ప్రత్యేక డ్రైవ్లో నిర్దేశిత సమయంలోగా ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. పారదర్శకంగా ప్రజలకు సేవలందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాలలో ఘట్కేసర్ తహసీల్దార్ రజని, సిబ్బంది పాల్గొన్నారు.

## శాలువాలతో సత్కరించిన ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు.

శామీర్ పేట, మార్చి 06 (ప్రజా కలం ప్రతినిధి ): బుధవారం హకీంపేట్ డిపో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు బి. జైపాల్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పి. లక్ష్మీనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్, వార్డు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎన్ మల్లేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పి. సతీష్ లను హకీంపేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిన ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యమ్ రవీందర్, రాష్ట్ర నాయకులు ఎల్ రాజేందర్, డిపో సెక్రెటరీ పి.రామచంద్రం, డిపో ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. సుజిత్ కుమార్, మెంబర్ ఏ. రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న, -ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి.

### -కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి.

సంస్థాన్ నారాయణపురం.మార్చి 6.ప్రజా కలం.

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చిలువేరు సైదులు -



వైష్ణవి దంపతుల కుమారుడు అద్విక్ దుర్గ మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న,ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగ స్వామిలి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,బీసీ సంఘం నాయకులు గణం నరసింహ, బిజెపి నాయకులు ఉస్కా గుల గిరి, శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు గునిగంటి రాజు, చిలువేరు శీను, బత్తుల మురళి బిఆర్ఎస్ నాయకులు బొమ్మ గోని రమేష్, సిపిఎం నాయకులు బొంగు ముఖేష్, మురారి శెట్టి బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వోసి చెక్కు అందజేత

వలిగొండ మార్చి 7 ప్రజాకలం: మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన జువ్వగాని రాములు రోడ్డు ప్రమాదంలో కాలు విరుగాగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఒక లక్ష యాభై వేల రూపాయల ఎల్ఓసి చెక్కును బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య,రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్,జువ్వగాని సుమన్, ధనుంజయ్,తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల్ని దోచుకునేందుకేనా ఎల్ఆర్ఎస్?

### -లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్)ను కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చిన విధంగా ఉచితంగా అమలుచేయాలి

### -మాజీ ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్ రెడ్డి.

సంస్థాన్ నారాయణపురం.మార్చి 6.ప్రజా కలం.

ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్‌గా మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గౌ శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని,మునుగోడు మాజీ శాసనసభ్యులు, శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. బుధవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మునుగోడు మెయిన్ సెంటర్ లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ.ఎల్ఆర్ఎస్ పేరిట 25 లక్షల మంది దరఖాస్తుదారుల నుంచి రూ.20 వేల కోట్ల వరకు వారి రక్త మాంసాలను పీల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఎల్ఆర్ఎస్‌ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్... అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా మ్యానిఫెస్టోలో 420 హామీలు, 6 గ్యారెంటీలను ఇచ్చారని, కానీ బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని అయన డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడినరు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, ఎల్ఆర్ఎస్ బాధితులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జీవీకే ఈఎంఆర్ఐ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

శామీర్ పేట, మార్చి 06 (ప్రజా కలం ప్రతినిధి ): బుధవారం దేవరయాంజాల్ లో ఉన్న జీవీకే ఈఎంఆర్ఐ హాస్పటల్ ఆధ్వర్యంలో అంజు ఐ కేర్ ఫౌండేషన్ సహకారంతో తూంకుంట మున్సిపల్ పరిధిలోని హకీంపేట్ గాంధీ విగ్రహం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... ముఖ్యంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు జీవీకే ఈఎంఆర్ఐ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. అదేవిధంగా ప్రజలు ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, జీవీకే ఈఎంఆర్ఐ మేనేజర్ యమ్ లక్ష్మీనారాయణ, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మీనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నానిగళ్ళ హరి గోపాల్, మున్సిపల్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జాఫర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్, మున్సిపల్ కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గురు ప్రసాద్, మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సుతారిగూడెం దుర్గయ్య, వార్డు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క మల్లేష్ గౌడ్, వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జీవీకే ఈఎంఆర్ఐ ఆప్టోమెట్రిస్ట్ యస్ సుజన్, వి జయరాజ్, సిబ్బంది జి రాజేష్, కే.రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

## -అక్రమాలను ప్రోత్సహిస్తున్న ఏసీపీ మరియు టౌన్ ప్లానింగ్ అధికారి

## -జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొట్టి జేబులు నింపుకుంటున్న అధికారులు




**కూకట్ పల్లి, మార్చి 06, ప్రజా కలం ప్రతినిధి:**

కూకట్ పల్లి జోనల్ పరిధిలోని జంట సర్కిళ్లలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. అక్రమాలను అడ్డుకోవలసిన అధికారులే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి కొడుతూ అధికారులు మాత్రం జేబులు నింపుకుంటున్నారు. మూసాపేట్ సర్కిల్ బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ ఎంఐజి 547లో నాలుగు ఫ్లోర్లకు పర్మిషన్ తీసుకొని, సెల్లార్ తో పాటు మరో అంతస్తు అక్రమంగా నిర్మిస్తున్నారు.

దీనితోపాటు డైమండ్ హిల్స్ మరియు సిబిసిఐడి కాలనీలలో మరో రెండు అక్రమ నిర్మాణాలతో పాటు అనుమతులే లేని బౌలా అంతస్తుల భవనం. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని అనుమతులు లేని అక్రమ నిర్మాణం చేపడుతున్న రెవిన్యూ సిబ్బంది గానీ జిహెచ్ఎంసి అధికారులు గానీ పట్టించుకోవడం లేదు. ఇందుకు కారణం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ఒత్తిడేనని స్థానికుల ఆరోపణ. అక్రమ నిర్మాణల పై స్థానికులు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకుండా త్వరగా పనులు పూర్తి చేసుకోవాలని సలహాలిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికైనా అవినీతి అధికారులపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.






# వికసిత భారత్ ప్రధాని మోడీ తోనే సాధ్యం

## కేంద్ర రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన విక్రమ్ జర్దోష్

## చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**చేవెళ్ల , మార్చి 06, (ప్రజా కలం)**

వికసిత భారత్ ప్రధాని మోడీ తోనే సాధ్యం అవుతుందని కేంద్ర రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన విక్రమ్ జర్దోష్,చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.నారీ శక్తి వందన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పశ్చిమ బెంగాల్ రాష్టం బరసత్ నుండి వర్చువల్ గా మాట్లాడారు ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే శాఖ, జౌలి శాఖ సహాయ మంత్రి దర్శన విక్రమ్ జర్దోష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధాని మోడీతోనే దేశ ఆర్థిక అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని మరొకసారి మోడీని వారి మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ,ప్రధాన కార్యదర్శి సమతా , రాష్ట్ర కార్యదర్శి సాహు శ్రీలత , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు , డివిజన్ అధ్యక్షులు మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలి

## బడంగ్ పేట మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ధర్నా

## ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




**మహేశ్వరం, మార్చి 06, (ప్రజా కలం)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్ పేట్ కొత్త మున్సిపల్ ఆఫీస్ వద్ద మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.ఫ్రీ ఎల్ ఆర్ ఎస్ డిమాండ్ చేస్తూ ఛలో బడంగ్ పేట్ కు పెద్ద ఎత్తున తరలివచ్చిన బిఆర్ఎస్ ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా ఉన్న వారందరూ ఎల్ ఆర్ ఎస్ అమలు ఉచితంగా చేయాలని డిమాండ్ చేసారని,మేము అధికారంలోకి వస్తే ఉచితంగా చేస్తామని,నేడు మార్చ్ నెలాఖరు వరకు గడువు పెట్టడం ఏమిటని,వాగ్దానాలు ఇచ్చి అమలు చేయకపోవటానికి ఇదొక్కటే పెద్ద ఉదాహరణ అన్నారు.గతంలో ప్రకటించిన విధంగా నేడు మాట తప్పకుండా ఉచితంగా అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళన,కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ బాధితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు.అతి తక్కువ కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూట కట్టుకున్న పార్టీగా కాంగ్రెస్ నిలుస్తుందన్నారు.నాడు ప్రస్తుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నో ఎల్ఆర్ఎస్, నో టిఆర్ఎస్ అని పిలిపిచ్చారని నేడు నో ఎల్ ఆర్ ఎస్ నో కాంగ్రెస్ అని నినదించాలన్నారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించి,అమలు చేయబోతే నాడు కాంగ్రెస్ అడ్డుకుంది. ఎల్ఆర్ఎస్ స్కీం ఎవరు కట్టవద్దని నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉచితంగా భూములను క్రమబద్ధికరణ చేస్తామని అన్నారు.

ఇప్పుడు ఎల్.ఆర్.ఎస్ మార్చి 31 లోపు కట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల రక్తం తాగుతోందా ప్రజల దగ్గర దోచుకోవడానికే ఎల్.ఆర్.ఎస్ పెట్టారని మంత్రి సీతక్క అనలేదా...? ప్రజల నుండి ఎల్.ఆర్.ఎస్ ద్వారా 20 వేల కోట్లు దోచుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రెడీ అయింది.మంత్రి కోమటిరెడ్డి గారు కోర్టులో వేసిన పిల్ ఏమైంది.కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఎల్.ఆర్.ఎస్ ఉచితంగా ప్రజలకు చేయాలి ఎల్ఆర్ఎస్ వసూలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారు ఈ నెలాఖరు వరకు టార్గెట్ పెట్టారు.వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రతిపక్షంలో వున్నప్పుడు ఒకలా అధికారంలోకి వచ్చాక మరోలా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.25 లక్షల కుటుంబాలపై ఎల్.ఆర్.ఎస్.భారం పడబోతోందని,ప్రభుత్వం వెంటనే ఉచితంగా ఈ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో గల బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మేయర్ ,డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు,మండలాల,మునిసిపాలిటీ, కార్పొరేషన్, డివిజిన్ల పార్టీ అధ్యక్షులు, కార్యవర్గాలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యవర్గాలు, జడ్పీటీసీలు,ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు,డైరెక్టర్లు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,మాజీ మార్కెట్ చైర్మన్ లు,మాజీ వైస్ చైర్మన్లు,మాజీ డైరెక్టర్లు, ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంస్థ నాయకులు, కార్యకర్తలు,ఎల్ ఆర్ ఎస్ బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకుడు అరవింద్ శర్మ,బడంగ్ పేట టిఆర్ఎస్ పార్టీ రామిడి రామ్ రెడ్డి, మీర్ పేట మున్సిపల్ అధ్యక్షుడు కామేష్ రెడ్డి, జిల్లల లక్ష్మయ్య, కార్పొరేషన్ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్ చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల, మార్చి 06, (ప్రజా కలం)**

భారత ప్రధాని నరేంద్ర మోడీ "శక్తి వందన్ "మహిళ స్వయం సహాయక సంఘాలు, ఎన్జిఓ ల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలతో వర్చువల్ గా మసీద్ బండ, బీజేపీ కార్యాలయం, కొండాపూర్, శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర రైల్వే, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ విక్రమ్, చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, హాజరు అయినారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి,నియోజకవర్గ స్థాయి, డివిజన్ స్థాయి, మహిళా మొర్చా నాయకురాలు, బీజేవైఎం , ఏబీవీపీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# నాగర్ కర్నూల్ ఎంపి రాములు ని శాలువ తో సన్మానించిన మాజీ సింగల్ విండో చైర్మన్ కోలను శంకర్ రెడ్డి



మహేశ్వరం, మార్చి 06, (ప్రజా కలం)

ఇటీవల బిజెపి లో చేరిన నాగర్ కర్నూల్ ఎంపి రాములు ని రాష్ట్ర బిజెపి నేత మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి నేతృత్వంలోని బిజెపి బృందం మర్యాద పూర్వకం గా కలిసి శాలువ తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి 14 స్థానాల్లో విజయం విజయం సాధించడం ఖాయం అన్నారు.

రాష్ట్ర ప్రజలు తెలంగాణ లో మోదీ నాయకత్వాన్ని అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. దేశ రాష్ట్ర అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు శ్రీ మంగీయ నాయక్ , ధర్మా నాయక్, జడ్పీటీసీ సభ్యులు, ఒబిసి నేత గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెఆర్ రూబీ బార్ అండ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం, మార్చి 06, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరి నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్పూర్ లో బొర్రా జగన్ రెడ్డి, నరసింహారెడ్డి బి జె ఆర్ రూబీ బార్ అండ్ రెస్టారెంట్ ను చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి గారితో కలిసి మహేశ్వరం మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కళాకారుల పనితీరు అద్భుతం

## చిటికీలను పరిశీలిస్తున్న విదేశీ పర్యాటకులు

భూదాన్ పోచంపల్లి: ( ప్రజా కలం)

చేనేత మగ్గాలపై చేనేత కళాకారులు అద్భుతమైన వస్త్రాలను తయారు చేస్తున్నారని విదేశీ పర్యటకుల బృందం సభ్యులు ప్రశంసించారు. కొలంబియా దేశానికి చెందిన 9 మంది పర్యాటకుల బృందం భారతదేశ పర్యటనలో భాగంగా బుధవారం పోచంపల్లిని సందర్శించారు. పట్టణంలోని చేనేత కార్మికుల ఇళ్లలోకి వెళ్లి వస్త్రాల తయారీలోని దశలను మగ్గాలపై చేనేత వస్త్రాల తయారీని స్వయంగా పరిశీలించారు. చేనేత సహకార సంఘంలోని చేనేత వస్త్రాలను పరిశీలించారు. వస్త్రాల తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించడం ఎంతో ఆనందంగా ఉందని పర్యటక బృందం సభ్యులు అభిప్రాయపడ్డారు.



# మానవ హక్కుల హెల్ప్ అసోసియేషన్ అవగాహన

## డాక్టర్ ఎంఏ బేగ్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ మమత

హైదరాబాద్, మార్చి 06, (ప్రజా కలం)

మానవ హక్కుల హెల్ప్ అసోసియేషన్ అవగాహన, జైనింగ్ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డాక్టర్ ఎం ఏ బేగ్ ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ మమత ఇనిస్టిట్యూట్ ఆఫ్ అల్టర్నేటివ్ మెడిసిన్ హైదరాబాద్, వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో జరిగినది.అపాయింట్మెంట్ లెటర్స్ ఐడి కార్డ్స్ జాయినింగ్ డాక్టర్ సెల్ తెలంగాణ ఉపాధ్యక్షులు డాక్టర్ బిగ్ గారి ఆధ్వర్యంలో 50 మంది జాయిన్ అవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ బరువు బలహీత వాళ్లకి ఇది ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలకు నిరంతరం సేవ చేస్తానని నాకు ఇచ్చిన పదవికి గౌరవిస్తూ ప్రజల కోసం న్యాయం చేస్తూ పోరాటం చేస్తానని అన్నారు.



ముఖ్య అతిథిగా మహమ్మద్ సాహిల్ ఖాన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ సయ్యద్ హైదర్ సమావేశానికి డాక్టర్ కలాం,అబ్దుల్ హాక్,అనిత సాదిక్ మీర్జా ఇబాద్ భాయ్, అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com